ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.03.2025 సమయం:07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అస్సాంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు.
2. కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తమిళనాడు పర్యటనలో భాగంగా ఈ ఉదయం చెన్నై చేరుకుంటారు.
3. ఈ రోజు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో ఈరోజు ముంబైలో జరిగే ఫైనల్స్ లో ముంబై ఇండియన్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడుతుంది.

--------------------------

**AMIT SHAH- ASSAM -MIZORAM**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అస్సాంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈశాన్య రాష్ట్రాల్లో మూడు రోజుల పర్యటనకై నిన్న సాయంత్రం అమిత్ షా గోలాఘాట్ చేరుకున్నారు. గోలాఘాట్ జిల్లాలోని డెర్గావ్‌లో ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ, కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల

మంత్రి సర్బానంద సోనోవాల్ సమక్షంలో అత్యాధునిక లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీని అమిత్ షా ప్రారంభించి, పోలీస్ అకాడమీ గృహనిర్మాణ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. అస్సాం రైఫిల్స్ స్థావరాన్ని ఐజ్వాల్ నగరం నుండి జోఖావ్సాంగ్‌కు తరలించే కార్యక్రమంలో పాల్గొనడానికి ఈ మధ్యాహ్నం హోంమంత్రి మిజోరాంకు వెళతారు. రేపు, కోక్రాఝర్ జిల్లాలోని దోత్మాలో జరిగే ఆల్ బోడో స్టూడెంట్స్ యూనియన్ 57వ వార్షిక సమావేశంలో అమిత్ షా ప్రసంగిస్తారు. ఈశాన్య రాష్ట్రాలలో కొత్త క్రిమినల్ చట్టాల అమలు తీరును గౌహతిలో ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అమిత్ షా సమీక్షిస్తారు.

**NSD**

-----------------------

**PM GATI SHAKTI - PROJECT**

ప్రధానమంత్రి గతిశక్తి పథకం నేతృత్వంలోని నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ 89వ సమావేశంలో నిన్న రోడ్డు, రైల్వే, మెట్రో రంగాలలోని కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమీక్షించారు. ఈ బృందం ఎనిమిది ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది. వాటిలో నాలుగు రోడ్డు, మూడు రైల్వే, ఒక మెట్రో ప్రాజెక్టు ఉన్నాయి. వీటిలో మేఘాలయలోని NH-62లో దారుగిరి నుండి దాలు సెక్షన్ లో రెండు లేన్ల రహదారి అభివృద్ధి, ముంబై-పుణె-సోలాపూర్-వాడి-చెన్నై కారిడార్ లో వెంబడి పెరుగుతున్న ప్రయాణీకుల సరుకు రవాణా రద్దీని తగ్గించే రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన 32 కిలోమీటర్ల పొడవైన బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ మొదలైనవి ఉన్నాయి.

**NSD**

----------------------

**ASHWINI VAISHNAV - TAMIL NADU VISIT**

కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తమిళనాడు పర్యటనలో భాగంగా ఈ ఉదయం చెన్నై చేరుకుంటారు. తిరువళూరులో జెట్‌వర్క్ ఎలక్ట్రానిక్స్ కొత్త క్యాంపస్‌ను ఆయన ప్రారంభిస్తారు. హైపర్‌లూప్ పాడ్‌ను కూడా సందర్శించి, ఐఐటి థైయూర్ క్యాంపస్‌లో ఒక బృందంతో వైష్ణవ్ సంభాషిస్తారు. సాయంత్రం సెంటర్ ఫర్ ఇన్నోవేషన్‌ను కూడా అశ్విని వైష్ణవ్ సందర్శించనున్నారు.

**NSD**

----------------------

**MORN. CANADA-PM**

కెనడా కొత్త ప్రధానమంత్రిగా మాజీ కేంద్ర బ్యాంక్ గవర్నర్ మార్క్ కార్నీ ప్రమాణ స్వీకారం చేశారు. గత తొమ్మిది సంవత్సరాలు పదవిలో ఉన్న ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో స్థానంలో 59 ఏళ్ల కార్నీ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు. కెనడా దేశాధినేత అయిన కింగ్ చార్లెస్ వ్యక్తిగత ప్రతినిధి గవర్నర్ జనరల్ మేరీ సైమన్ నిన్న ఒట్టావాలో జరిగిన 24వ ప్రధానమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. 13 మంది పురుషులు, 11 మంది మహిళలతో కూడిన కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. మంత్రివర్గం ప్రమాణ స్వీకారం అనంతరం

కార్నీ మొదటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కెనడా ఎప్పటికీ అమెరికాలో కలిసిపోదని స్పష్టం చేశారు. కెనడా ప్రాథమికంగా భిన్నమైన దేశం అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుండి కెనడా గౌరవాన్ని ఆశిస్తోందని, కెనడా సార్వభౌమాధికారం పట్ల గౌరవం చూపిస్తే ట్రంప్‌ను కలవడానికి తాను సిద్ధంగా ఉన్నానని కార్నీ చెప్పారు. రాబోయే రోజుల్లో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, UK ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్‌లను కలుసుకోవడానికి తాను యూరప్‌కు వెళ్తానని కార్నీ చెప్పారు.

**NSD**

------------------------

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని తాజావార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఎక్స్ హ్యాండిల్ @ Air news _hyd ను ఫాలో అవ్వండి. AIR NEWS HYDERABAD యూట్యూబ్ ఛానల్ ను సబ్‌స్క్రైబ్ చేయండి.

**------------------------------**

**CONSUMER RIGHTS DAY**

ఈరోజు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం కాగా వినియోగదారుల హక్కులు, రక్షణను కాపాడవలసిన అవసరాన్ని గుర్తుచేసేందుకు ప్రతి సంవత్సరం మార్చి 15న ఈ దినోత్సవం జరుపుకుంటారు. సుస్థిరమైన జీవనశైలికి ఒక పరివర్తన అనే ఇతివృత్తంతో 2025 ప్రపంచ వినియోగదారు హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నారని మా ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.జాగో గ్రాహక్ జాగో అనే ప్రచార కార్యక్రమం ద్వారా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ

వినియోగదారుల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వినియోగదారుల హక్కులను పరిరక్షించడానికి, వారి ఫిర్యాదులను ముందస్తుగా పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంది. ఇ-కామర్స్ లో అన్యాయమైన వాణిజ్య పద్ధతుల నుండి వినియోగదారులను రక్షించడానికి, ఆ శాఖ 2020 వినియోగదారుల రక్షణ, ఇ-కామర్స్ నియమ నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నియమాలు ఇ-కామర్స్ సంస్థలు నిర్వర్తించవలసిన బాధ్యతలను వివరిస్తున్నా .

**NSD**

-----------------------

**TRUMP-PUTIN**

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగిసే అవకాశం చాలా ఎక్కువగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో వాషింగ్టన్ నిన్న వివరణాత్మక చర్చలు జరిపిన మరుసటి రోజు అధ్యక్షుడు ట్రంప్ ఈ ప్రకటన చేశారు. రష్యా ప్రాంతాలను పూర్తిగా చుట్టుముట్టబడిన ఉక్రేనియన్ సైనికులను చంపవద్దని కూడా అధ్యక్షుడు ట్రంప్ రష్యాను కోరారు. ఈ యుద్ధాన్ని 'రక్తపాతంతో కూడిన భయంకరమైన యుద్దంగా ట్రంప్ అభివర్ణిస్తూ.. ఇది త్వరలో ముగియవచ్చని చెప్పారు. కాల్పుల విరమణ గురించి చర్చించడానికి అమెరికా రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ నిన్న మాస్కోలో రష్యా అధ్యక్షుడితో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు.

**NSD**

-----------------------

**MAHA-PMSGY**

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన కింద సౌర విద్యుత్ అమలులో మహారాష్ట్ర దేశంలోనే రెండవ స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సోషల్ మీడియాలో తెలియజేశారు. ఈ పథకం కింద లక్ష 92 వేల 936 సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసి మహారాష్ట్ర ఈ స్థానాన్ని సాధించిందని తెలిపారు.

**NSD**

-----------------------

**DENMARK-GREENLAND-US**

గ్రీన్‌ల్యాండ్ అమెరికాలో కలిసిపోతుందనే ఊహాగానాలను డెన్మార్క్ విదేశాంగ మంత్రి లార్స్ లోకే రాస్ముస్సెన్ తోసిపుచ్చారు. దీంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాము ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామనే వ్యాఖ్యలను కొట్టివేసినట్లైంది. డెన్మార్క్‌లోని స్వయంప్రతిపత్తి కలిగిన భూభాగమైన గ్రీన్‌ల్యాండ్‌లో ఇటీవల జరిగిన ఎన్నికల గురించి ఆయన మాట్లాడుతూ, ఈ ఎన్నికల ఫలితాలు త్వరలో గ్రీన్ ల్యాండ్ స్వాతంత్ర్యానికి సంకేతంగానో లేదా అమెరికాలో చేరాలనే ఉద్దేశ్యానికి సంకేతంగానో అర్థం చేసుకోరాదని రాస్ముస్సెన్ అన్నారు. గ్రీన్‌ల్యాండ్ ఎన్నికలను బట్టి చూస్తే, గ్రీన్‌ల్యాండ్ దీర్ఘకాలం పాటు డానిష్ కామన్వెల్త్‌లో భాగంగా ఉంటుందని తాను నమ్ముతున్నానని, కామన్వెల్త్‌ను పునరుద్ధరించి, ఆధునీకరించాల్సిన అవసరం ఉందని లార్స్ లోకే రాస్ముస్సెన్

అన్నారు. ఇలా ఉండగా వాషింగ్టన్ ఓవల్ కార్యాలయంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో గురువారం జరిగిన సమావేశంలో అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ, అమెరికా ఎప్పటికైనా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే.

**NSD**

----------------------

**ISRO-REVENUE**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) ఉపగ్రహ ప్రయోగాల ద్వారా దాదాపు 143 మిలియన్ US డాలర్ల విదేశీ మారక ఆదాయాన్ని ఆర్జించింది. గత దశాబ్దంలో ఇస్రో మొత్తం 393 విదేశీ ఉపగ్రహాలను 3 భారతీయ కస్టమర్ ఉపగ్రహాలను వాణిజ్య ప్రాతిపదికన ప్రయోగించినట్లు ఇస్రో తెలిపింది. జనవరి 2015 నుండి డిసెంబర్ 2024 మధ్య, ఈ ఉపగ్రహాలను ఇస్రో పిఎస్ఎల్వి, ఎల్విఎం 3, ఎస్ఎస్ఎల్వి ప్రయోగ వాహనాల్లో విజయవంతంగా ప్రయోగించింది.

**NSD**

----------------------

**WPL- CRICKET FINAL**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో ఈరోజు ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో జరిగే ఫైనల్స్ లో ముంబై ఇండియన్స్ జట్టు, ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ ఈ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. మెగ్ లానింగ్

నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్, ఎనిమిది మ్యాచ్‌ల్లో ఐదు గెలిచి ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

----------------------

**BHANDARA BLAST- MAHA**

ఈ ఏడాది జనవరి 24న మహారాష్ట్రలోని భండారా జిల్లాలోని ఒక ఆయుధ కర్మాగారంలో జరిగిన పేలుడుకు సంబంధించి పోలీసులు నలుగురు అధికారులపై కేసు నమోదు చేశారు. యంత్రాలు, పరికరాలను మరమ్మతు చేయడంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా పేలుడు సంభవించిందని అధికారులు తెలిపారు. ఈ కేసులో నిందితులైన నలుగురు అధికారులు రక్షణ ఉత్పత్తి విభాగానికి చెందినవారు. కాగా పేలుడు తర్వాత ఏర్పడిన విచారణ కమిటీ ఫలితాల ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన ఈ పేలుడులో తొమ్మిది మంది మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు.

**NSD**

----------------------

## GOYAL - US TRADE

అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీసన్ గ్రీర్ తో పరస్పరం లబ్ధి చేకూర్చే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై చర్చలు జరిపేందుకు ఎదురుచూస్తున్నట్లు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఈ చర్చల్లో ప్రధానంగా ఇండియా ఫస్ట్, వికసిత్ భారత్ లక్ష్యాలు, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాలను

దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ విధానం ఉంటుందని సామాజిక మాధ్యమ పోస్టు ద్వారా గోయల్ పేర్కొన్నారు.

**NSD**

-----------------------

**ISRAEL-LEBANON**

దక్షిణ లెబనాన్‌లోని ఐదు వ్యూహాత్మక ప్రదేశాలలో ఇజ్రాయెల్ రక్షణ దళాల (IDF) మోహరింపు కొనసాగుతుందని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రకటించారు. IDF దళాల ప్రధానాధికారి ఇయాల్ జమీర్ ఇతర సీనియర్ సైనిక అధికారులతో జరిగిన భద్రతా సమీక్ష సందర్భంగా, ఉత్తర ఇజ్రాయెల్ కమ్యూనిటీలను రక్షించేందుకు, లెబనాన్‌లోని బఫర్ జోన్ లలోని ఐదు స్థానాలను నియంత్రించడానికి IDF కొనసాగిస్తుందని కాట్జ్ స్పష్టం చేశారు.

**NSD**

-----------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------

**MK** **MP-I**

**15.03.2025**

**AMIT SHAH- ASSAM -MIZORAM**

Union Home Minister Amit Shah will launch multiple development projects in Assam today. He arrived at Golaghat last evening. Mr Shah will inaugurate the state-of-the-art Lachit Barphukan Police Academy and lay the foundation stone for housing projects of the Police Academy in the presence of Chief Minister Himanta Biswa Sarma and Union Minister of Ports, Shipping and Waterways, Sarbananda Sonowal at Dergaon in Golaghat district.

This afternoon, the Home Minister will visit Mizoram to take part in a function related to the relocation of the Assam Rifles base from the heart of Aizawl city to Zokhawsang. Our correspondent has the details.

(**V/C-Gin Gangte)**

***"The visit of Union Home Minister Amit Shah will hold great significance and historical importance as it would fulfill the long cherished dreams of the Mizo people in relocating Assam Rifles from Aizawl city to Zokhawsang, which is about 15kms from the state capital Aizawl. The Mizo people have been demanding shifting of Assam Rifles bases to a new location since 1988. The then MNF Government under Laldenga first put the demand for relocation of Assam Rifles from the heart of Aizawl city. In October last year, a Memorandum of Agreement was signed between the Lalduhoma-led ZPM Government and Assam Rifles which will come effective from April this year. With the relocation function of Assam Rifles to be held in the presence of Home Minister Amit Shah, a new landmark chapter of history will be written in Mizoram after three decades." Gin Gangte, Akashvani News, Aizawl***

Tomorrow, Mr Shah will address the 57th Annual Conference of All Bodo Students Union at Dotma in Kokrajhar district and later in the day, will review the Implementation of New Criminal Laws in the North-Eastern States in Guwahati with the Chief Ministers of eight North Eastern states.

<><><>

CB/**Aminul Haque Jwadder/ Gin Gangte/0422RS**

**MK** **MP-II**

**15.03.2025**

**MORN. CANADA-PM**

Former central banker Mark Carney has been sworn in as the new Prime Minister of Canada. Fifty-nine-year-old Carney replaces Prime Minister Justin Trudeau, who was in office for nine years. Governor General Mary Simon — the personal representative of King Charles, who is Canada's head of state — presided over the ceremony of 24th Prime Minister in Ottawa yesterday. A new Cabinet of 13 men and 11 women was sworn in, smaller than Trudeau's 37-member team.

Addressing his first press conference after his cabinet was sworn in, Mr Carney said that Canada will never become a part of the United States. He said that Canada is fundamentally a different country. He said that Canada expects respect from America and US President Donald Trump. Mr Carney has said he is ready to meet with Mr Trump if he shows respect for Canadian sovereignty. He said he doesn't plan to visit Washington at the moment but hopes to have a phone call with the president soon. Carney said he will travel to Europe to visit French President Emmanuel Macron and UK Prime Minister Keir Starmer in the coming days.

Mr Carney is widely expected to trigger a general election in the coming days or weeks. He navigated crises when he was the head of the Bank of Canada during the 2008 financial crisis, and then in 2013 when he became the first non-citizen to run the Bank of England — helping to manage the worst impacts of Brexit in the UK.<><>

**mk/AP/ALJAZEERA/BBC/0504hrs**

**MK** **MP-I**

**15.03.2025**

**MAHA-PMSGY**

Maharashtra has secured the second position in the country under the Pradhan Mantri Surya Ghar Yojana. This was informed by state Chief Minister Devendra Fadnavis on social media. Maharashtra achieved this position with 1,92,936 solar power projects installed under the scheme. The scheme, launched on 13th February last year, has seen a total of 10,09,000 solar power projects installed across the country by 10th March this year. Mr Fadnavis also stated that Maharashtra will continue to actively

contribute to this initiative. The goal is to reach one crore families by 2026-27.

**<><><>CB/ANKITA APTE/MADHURI/0350HRS**

**MK::ANJALI MP-I**
**15.03.2025**

**CONSUMER RIGHTS DAY**

Today is World Consumer Rights Day. It is celebrated on the 15th of March annually to serve as an essential reminder of the need to uphold consumer rights and protection. The day is also an opportunity to promote the basic rights of all consumers and encourage those rights to be respected and protected. Our correspondent reports that the theme for World Consumer Rights Day 2025 is a Just Transition to Sustainable Lifestyles.

**(V/C - DIPENDRA/PALLAVI)**

***Government has taken various steps to protect the rights of the consumers and early redressal of their grievances. The Consumer Affairs Ministry is running various consumer awareness programmes through Jaago Grahak Jaago. National Consumer Helpline has also partnered with over one thousand companies to expedite grievance resolution. To safeguard consumers from unfair trade practices in e-commerce, the Department of Consumer Affairs has notified the Consumer Protection (E-commerce) Rules, 2020. These rules outline the responsibilities of e-commerce entities and specify the liabilities of marketplace and inventory e-commerce entities, including provisions for customer grievance redressal. With Dipendra Kumar, Pallavi Parmar, Akashvani News Delhi.***

**<><>DIPENDRA/0346HRS**

**S N DAS NP-II**
**14.03.2025**

**TRUMP-PUTIN**

President of the United States Donald Trump today said there is a

very good chance that the war between Russia and Ukraine can end. President Trump's statement came a day after Washington had detailed discussions with Russian President Vladimir Putin yesterday. The US President has also urged Russia to not kill Ukrainian soldiers who have been completely surrounded.

The US President termed the war as 'bloody, horrible' and added that it could end soon. US envoy Steve Witkoff had a long meeting with the Russian President in Moscow yesterday to discuss the ceasefire.

**<><>REUTERS/AKS/0130 HRS**

**S N DAS NP-II 14.03.2025**

**ISRAEL-LEBANON**

Israeli Defence Minister Israel Katz announced today that the Israel Defence Forces (IDF) will maintain its presence at five strategic locations in southern Lebanon indefinitely. During a security assessment with IDF Chief of Staff Eyal Zamir and other senior military officials, Katz emphasised that the IDF will continue to hold these five positions, which control the buffer zone in Lebanon, as a measure to safeguard northern Israeli communities. He clarified this decision is entirely independent of any future negotiations concerning disputed border points. A ceasefire agreement between Israel and Lebanon has been in effect since November 27 last year to end the prolonged clashes between Hezbollah and Israel.

**<><>IANS/0100 HRS**

**KGS::AK EP-I 14.03.2025**

**BHANDARA BLAST- MAHA**

The police have registered a case against four officials in connection with the explosion that occurred at an ordnance factory in Bhandara district in Maharashtra on 24th January this year. According to officials, the explosion was caused by negligence in repairing machinery and equipment. All four officers involved in the case are from the Defence Production

Department.

An FIR was filed based on the findings of the inquiry committee formed after the explosion. The investigation revealed that machinery and equipment in the RX department, located in Building No. 23, were damaged but had not been properly repaired. It was also found that trainees were assigned to work in the most sensitive areas of the department, which contributed to the explosion.

The tragic incident resulted in the death of nine people, while four others were injured in the explosion at the ordnance factory.<><><>

**MADHURI PANGE,**

**ANKITA,MUMBAI,MAIL,2006 HRS**

**KGS EP-I**

**14.03.2025**

**PM GATI SHAKTI - PROJECT**

The 89th meeting of Network Planning Group under PM GatiShakti today evaluated key infrastructure projects in the Road, Railway, and Metro sectors. The group evaluated eight projects, four in Road, three in Railway, and one Metro.

The project involves the development of the existing road into a two-lane highway along the Darugiri to Dalu section of NH-62 in Meghalaya. The 32 kilometer long brownfield project of Ministry of Railways addresses increasing passenger and freight congestion along the Mumbai-Pune-Solapur-Wadi-Chennai corridor. The Rajkot Metro Project is a greenfield urban transport initiative aimed at reducing congestion and providing a sustainable mode of transport in Rajkot, Gujarat.

Commerce and Industry Ministry said, these initiatives are expected to boost logistical efficiency, reduce travel times, and deliver significant socio-economic benefits across regions.

**<><>DIPENDRA/1826**

**MK MP-II 15.03.2025**

**WPL- CRICKET FINAL**

In the Women's Premier League Cricket, Mumbai Indians are set to lock horns in a title clash against Delhi Capitals in the finals at Brabourne

Stadium in Mumbai today. The match will start at 7:30 this evening.

Delhi Capitals, led by Meg Lanning, are coming off a solid league stage, having won five and lost three out of eight matches, finishing on top to earn a direct spot in the final. Delhi Capitals Women will hope to end their woes in the WPL final as they face Mumbai Indians Women for the 2025 crown in Mumbai. It's the third consecutive final that Delhi have reached, but they are yet to lift the trophy.

**<><><>JIGYASA/IANS/0538HRS**

**MK MP-II 15.03.2025**

**DENMARK-GREENLAND-US**

Danish Foreign Minister Lars Lokke Rasmussen has dismissed speculation that Greenland might become part of the United States, following remarks by US President Donald Trump suggesting a potential US annexation of the island. Speaking about the recent election in Greenland, an autonomous territory of Denmark, Rasmussen said that it would be incorrect to interpret the results as a sign of imminent independence or any intention to join the United States. He said if he read the Greenlandic election correctly, he believes that Greenland will remain part of the Danish Commonwealth for quite some time. He said the Commonwealth needs to be renewed and modernized.He also dismissed any suggestion that Greenlanders wished to abandon their ties with Denmark.

Trump, speaking on Thursday during a meeting with NATO Secretary General Mark Rutte in the Oval Office, claimed that he believed the United States would eventually annex Greenland.<><><>mk/ IANS/0537HRS

**MK::ANJALI MP-I**
**15.03.2025**

**ASHWINI VAISHNAV - TAMIL NADU VISIT**

Union Minister for Railways, Electronics and Information Technology Ashwini Vaishnav will arrive in Chennai this morning on day-long visit to Tamil Nadu. He will inaugurate a new campus of Zetwork Electronics at Thiruvallur. Mr Vaishnav will also visit the Hyperloop pod and interact with the team at Thaiyur campus of IIT. He is also scheduled to visit the Centre for innovation in the evening. **JOY/CHENNAI/MAIL/0622HRS**

**ISRO-REVENUE**

The Indian Space Research Organisation (ISRO) has generated nearly 143 million US dollars in foreign exchange revenue through satellite launches. The Department of Space said that ISRO launched a total of 393 foreign satellites and 3 Indian customer satellites on a commercial basis over the past decade. Between January 2015 and December 2024, these satellites were successfully launched aboard ISRO's PSLV, LVM3, and SSLV launch vehicles. ISRO's impressive track record includes launching satellites for 34 countries, including the United States, the United Kingdom, Singapore, and several other developed nations.